# జీవనిరూపణము

## ఈశ్వర/జీవ సామాన్య లక్షణం

### ప్రత్యక్త్వము

- ✓ తనంతతాను తనకు భాసించుట

### చేతనత్వము

- ✓ జ్ఞానము కలిగియుండుట

### ఆత్మత్వము

- ✓ శరీరప్రతిసంబంధి యగుట, అనగా శరీరము దేనికి సంబంధించినదో యదియనిభావము

### కర్తృత్వము

- ✓ సంకల్పజ్ఞానాశ్రయత్వము

## జీవుని విశేష లక్షణము

1. అణుత్వముగల చేతనుడు
2. శేషత్వముగల చేతనుడు (శేషత్వము – పరమాత్మకు జీవుడు స్వేచ్ఛగా వినియోగించుకొనదగినవాడు)
3. అధెయత్వముగల చేతనత్వము ( ఒకదానిని ఆశ్రయించిఉండుట)
4. విధేయత్వముగల చేతనత్వము ( నియమింపదగియుండుట)
5. పరాధీనకర్తృత్వముగల చేతనత్వము
6. పరతంత్రముగల చేతనత్వము

( జీవుడు దేహముకంటే, ఇంద్రియములకంటే, మనస్సుకంటే,ప్రాణముకంటే, భిన్నమగు పదార్థము. “ఇది నా శరీరము” అని ప్రతీతి యుండుటచే శరీరము వేరనియు, “నా” శబ్దార్థము వేరనియు తెలియబడుచున్నది)

## జీవుడు

### జీవుడు అణుపరిమాణుడు

- ✓ శ్రుతులవలన ఉత్క్రాంతి, గమనము, ఆగమనము వరుసగా బోధింపబడుచున్నది. కావున విభువనుటకు వలనుపడదు
- ✓ ఆత్మ అణువయినను ధర్మభూతజ్ఞానము అన్ని యింద్రియములతోను సంబంధించును కావున ననేకవిషయానుభవమొక్కసారి యుపపన్నమేయగును

### జీవుడు నిత్యుడు

- ✓ పూర్వమనుభవించిన యర్థమును స్మరించుచుండుట వలన నిత్యుడని నిశ్చయము (లేనిచో స్మరణమే కుదరదు)
- ✓ జీవునికి దేహసంబంధము ఉత్పత్తి, దేహవియోగము వినాశము.

### ఒక్కొక్క శరీరమునందును ఒక్కొక్క జీవుడు ఉండును

- ✓ ప్రతిశరీరము నందున జీవుడు భిన్నులని తెలియను
- ✓ జ్ఞానైకాకారులగుటచే నేకత్వ వ్యవహారము కల్గేనేకాని స్వరూపైక్యముచేత కాదు
- ✓ ప్రమాణములకు విరుద్ధముగా జీవస్వరూపైక్యము మాత్రము ఉపపన్నము కాదు

### జీవుడు సహజముగా సుఖి

- ✓ ఉపాధి వలన, అచిత్ సంబంధం వలన సంసారము కలుగును
- ✓ పాంచబౌతికశరీరమును బట్టి – శరీరి, ఈశ్వరునిబట్టి శరీరము అగును

### జీవుడు స్వయంప్రకాశకుడు

- ✓ ధర్మభూతజ్ఞానమువలే జ్ఞానస్వరూపుడు కావున జీవుడు స్వయంప్రకాశకుడు, ఇదియే అజడత్వము

## జీవుడు (స్వరూపము నిరూపించు ధర్మములు)

- జ్ఞానత్వము
- అణుత్వము
- అమలత్వము

## జీవుడు – స్వరూపము ఇతర మతములు

### బౌద్ధులు

- ✓ జ్ఞానము క్షణికమనియు నట్టి జ్ఞానపరంపరయే ఆత్మ
- ✓ ఆత్మ నిత్యమనుటచే బౌద్ధ పక్షము సరికాదు

### చార్వాకులు

- ✓ దేహము పృథివ్యాదిచతుర్భూతాత్మకము కావున దేహమున్నంతకాలము ఆత్మ ఉండును
- ✓ ఆత్మ నిత్యమనుటచే బౌద్ధ పక్షము సరికాదు

### జైనమతము

- ✓ ఆత్మ ఏశరీరములోనుండునో అంతపరిమాణము కలది
- ✓ ఆత్మ అణుపరిమాణముఅగుటచే జైన పక్షము సరికాదు

### సాంఖ్యులు

- ✓ కర్తృత్వము భోక్తృత్వము ప్రకృతిధర్మములేకాని జీవునివి కావు
- ✓ కర్తృత్వము భోక్తృత్వము జీవుని ధర్మములు - సాంఖ్య పక్షము సరికాదు

### యాదవపక్షము

- ✓ బ్రహ్మాంశమే జీవుడు
- ✓ బ్రహ్మకంటే జీవుడు వేరు- ఈ పక్షము సరికాదు

### భాస్కరపక్షము

- ✓ ఉపాధిసహితమగు బ్రహ్మఖండమే జీవుడు
- ✓ ఈ పక్షము సరికాదు

### శాంకరాద్వైతు

- ✓ అవిద్యా శబలమగు బ్రహ్మయే జీవుడు
- ✓ అన్ని శరీరములయందు ఒక్కడే
- ✓ జీవబ్రహ్మలకును , జీవులకు పరస్పరము భేదమే – ఈ పక్షము సరికాదు

జీవుడు

- బద్ధులు
- ముక్తులు
- నిత్యులు

బద్ధులు

బ్రహ్మ

(శ్రీమన్నారాయణుని నాభికమలంనుండి)

- రుద్రుడు
- యోగులు (సనకుడు )
- దేవర్షులు (నారదుడు)
- బ్రహ్మర్షులు (వసిష్టుడు/భృగువు)
- ప్రజాపతులు (పులస్త్యుడు/మరీచి – 9)

దేవయోనులు

- ✓ దేవతలు
- ✓ దిక్పాలురు
- ✓ 14 ఇంద్రులు
- ✓ 14 మనువులు
- ✓ అసురులు
- ✓ పితరులు
- ✓ సిద్ధులు
- ✓ గంధర్వులు
- ✓ కిన్నరులు
- ✓ కింపురుషులు
- ✓ విద్యాధరాదులు
- ✓ వసువులు
- ✓ రుద్రులు
- ✓ ఆదిత్యులు
- ✓ ఆశ్వినిదేవతలు
- ✓ దానవ,యక్ష,రక్షస, పిశాచ,గుహ్యకాదులు

మనుష్యులు

- ✓ బ్రాహ్మణ
- ✓ క్షత్రియ
- ✓ వైశ్య
- ✓ శూద్ర

తిర్యక్

- ✓ గోమహిషాది పశువులు
- ✓ శార్దూల సింహాది మృగములు
- ✓ సరీసృపములు ( పక్షులు,పాములు)
- ✓ పతంగములు
- ✓ పురుగులు

స్థావరములు


- ✓ వృక్షములు
- ✓ పొదలు
- ✓ లతలు
- ✓ వీరుత్తులు
- ✓ తృణములు

బద్ధులు

- ఉద్భిజములు
- స్వేదజములు
- జరాయుజములు
- అయోనిజులు
- అండజములు

బీజాంకురన్యాయము

- ✓ అనాదిగా వచ్చుచున్న ఆవిద్య , కర్మావసన, రుచి, సంసారచక్రము వలన తాపత్రయముచే పీడితులై భగవదనుభవముకు విచ్ఛేదము కలవారై యుందురు
- ✓ సంసారచక్రము: గర్భవాసము, పుట్టుక, బాల్యము, యౌవనము, మేల్కొనుట, నిద్రించుట, స్వప్నము,మూర్ఛ, ముసిలితనము, చావు, స్వర్గము, నరకము,
- ✓ తాపత్రయము: అధ్యాత్మిక, అదిభౌతిక, అదిదైవిక,


బద్ధులు
శాస్త్రవశ్యులు
(ఇంద్రియధీన జ్ఞానులు శాస్త్రవశ్యత్వము కలదు)
శాస్త్రావశ్యులు
(తిర్యక్కులకును స్థావరాదులకును శాస్త్రవశ్యత్వము లేదు)
బుభుక్షువులు
(ధర్మఅర్ధకామ పురుషార్ధమున ఆసక్తి కలవారు)
ముముక్షువులు
కైవల్యపర
మోక్షపర
అర్ధకామపరులు
ధర్మపరులు
✓ ధర్మమనగా నలౌకిక శ్రేయస్సును సాధించునట్టి పని
✓ జ్ఞానయోగమునవలంబించి ప్రకృతిసంబంధమునుండి విడివడిన ఆత్మస్వరూపానుభవము కలవాడు
✓ ఇతడును అర్చిరాది మార్గమునేపోయి పరమపదమున ఒక భగములో భగవదనుభవము లేక అత్మానుభవము పొందును.
భక్త
ప్రపన్న
దేహాత్మాభిమానము కలిగియుండురు
దేవతాంతరపరులు
భగవత్పరులు
ఆర్త
అర్ధార్ధి
జిజ్ఞాసు
జ్ఞాని
, వేదాధ్యయనము కావించి, బ్రహ్మస్వరూపమును తెలుసుకొని దానిని పొందుటకు భక్తిని స్వీకరించి మోక్షమును పొందువారు.
ఆకించన్యము, అనన్యగతికత్వము అను ధర్మముగల్గి భగవంతునాశ్రయించినవాడు
బ్రహ్మ, రుద్రుడు, అగ్ని, ఇంద్రుడు మున్నగువారిని ఆరాధించినవారు
పోయిన ఐశ్వర్యమును కోరువాడు
నుతన ఐశ్వర్యము ను కోరువాడు
ప్రకృతి వియుక్త అత్మస్వరూపమును కోరువాడు
భగవత్ప్రాప్తి కోరువాడు
త్రైవర్ణికపరుడు (భగవంతునివలననే ధర్మార్ధకామములు నభిలషించువాడు)
మోక్షపరుడు
(నిత్య అనిత్య వివేకముకలిగి, గురువునాశ్రయించి, యతనిద్వారా పురుషకారభూతులైన లక్ష్మీదేవిని ఆశ్రయించి, భక్త్యాద్యుపాయము లందశక్తుడయి యుండుచేతనే యకించడును ననన్యగతియునయి శ్రీమన్నారాయణ చరణములనే యుపాయముగా స్వీకరించినచో యాతండు ప్రపన్నుడు. (అన్నివర్ణములవారు అర్హులే)
సాధనభక్తినిష్ఠులు (వ్యాసాదులు)
సాధ్యభక్తినిష్ఠులు (పరాంకుశాదులు)
ఏకాంతి ( మోక్షముతోగూడ ఇతరఫలమునుగూడ శ్రీమన్నారాయణునివలననే కోరేవాడు)
పరమైకాంతి (భక్తిజ్ఞానములకంటే వేరొక ఫలమును కోరనివాడు)
దృప్త (ప్రారబ్ధకర్మమును అనుభవించుచు దేహావసానసమయమును నిరీక్షించువాడు)
ఆర్త (సంసారమునునుండుట భరింపలేక ప్రపత్తి క్షణముననే మోక్షముకావలయునని కోరువాడు)

## ముక్తిస్వరూపము

బద్ధ (దేహావసానము

పరమాత్మయందు మనస్సు విశ్రమింపుట

సుషుమ్నానాడియందు ప్రవేశించి బ్రహ్మ రంధ్రమునుండి వెడలివచ్చి రధచక్రములతో నభోమార్గమున సుర్యకిరణముల ద్వారా అగ్నిలోక ప్రవేశము

దినము, శుక్లపక్షము,ఉత్తరాయణము, సంవత్సరము అనుకాలములు, అభిమానిదేవతలచే సత్కారం

సుర్యమండలమునకుబోయి, చంద్రుడు, విద్యుత్తు, వరుణుడు, ఇంద్రుడు,ప్రజాపతి అను మార్గదర్శకులగు నాతివాహకులతోగూడి యాయాలోకములలో వారివారిచే సత్కారము

విరజానది
( ప్రకృతి వైకుంఠమునకుహద్దు)

సం□క్ష్మశరీరమును విడచి, అమానవపురుషునియొక్క స్పర్శచే దివ్యమంగళశరీరము

ఇంద్రనగరము, ప్రజాపతినగరము అను పేర్లుగల పట్టణము ద్వారపాలకులచే ననుమితింపబడి శ్రీవైకుంఠ నగర ప్రవేశము

అనంత,గరుడినితో కుడియున్న పతాకములతో అలంకరించిన ప్రాకారముల ప్రవేశం, ఐరంమదమను పేరుగల అమృతసరస్సు, సోమసవనమను అశ్వత్థ వృక్ష దర్శనం

అయుదవందలమంది దివ్యాప్సరసల గణముచే నుపచారములను బొంది బ్రహ్మగంధముచే నలంకృతుడు అగుట

అనంత గరుడ విష్వక్సేనాదులను నమస్కరించుట, వారిచే గౌరవింపబడి మహామణిమండపము అనబడు సభాభావనమునకు చేరుట

పర్యంక సమీపమునున్న స్వాచార్యులకు నమస్కరించి పర్యంకసమీపమునకు బోవుట

భగవంతుని దర్శించి అతని పాదపద్మములకు శిరస్సుతో ప్రణమిల్లి తనకాలితో పర్యంకమునేక్కి స్వామిచే తనయంకమున గూర్చుండబెట్టుకొనబడి , నివేవ్వరు అని అతడు అడుగగా, బ్రహ్మశేషభూషితుండననిపల్కి యతని కరుణాకటాక్షమును పొంది, సంసారదశయందు మరుగపడిన సహజముగల ఎనిమిది గుణములు మరల నావిర్భింపగా నుత్తరావధి రహితపరబ్రహ్మనుభవమూగలవాడు అగుట ( **ముక్తుడు)**

**ముక్తులు**

- ✓ జగత్సృష్ట్యాదివ్యాపారము ముక్తునికి నిషేదించుటవలన భోగసామ్యము విహితమని తెలియబడుచున్నది
- ✓ భగవత్సంకల్పముననుసరించి బహుశరీరధారణమును , సర్వలోకసంచరణమునుగూడ కలిగియుండును.
- ✓ సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందు యుచితములగు సర్వవిధ కైంకర్యములయందు ఆసక్తుడై ఉండును.

**నిత్యులు**

- ✓ నిత్యుల యవతారములను భగవంతుని అవతారాములవలె స్వేచ్ఛచే సంభవించినవే కాని కర్మకృతములు కావు
- ✓ జ్ఞాన సంకోచములేనివారు భగవంతునికి అనభిమత గుణాచరణములు చెయనివారు అనంతులు, గరుక్మంతులు మొదలగువారు